సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 5 । మే । 2024 । పేజీలు : 10





## నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడాలి

- శిక్షల శాతం గణనీయంగా పెంచాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది
- నేరస్తులకు శిక్షలు పడటంలో తెలంగాణలోనే కమిషనరేట్ పోలీసులు మొదటి స్థానంలో ఉండాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో

# రాయబారాలు...




- వ్యూహాలకు పదును
- అక్కడే ఉండి సహకరించండి...
- లేదంటే పార్టీలో చేరండి
- రసవత్తరంగా తెర చాటు రాజకీయాలు!

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 04, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సంగ్రామంలో ఆయా పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. లోక్ ఎన్నికల గడువు కేవలం వారం రోజులే ఉండడంతో తెర చాటు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కండువాలు మార్చని వారిని అదే పార్టీలో కొనసాగుతూ లోపాయి కారీగా వ్యవహరించాలని పార్టీ నేతలు కొరుతుండడంతో రాజకీయం రంగులు మారుతున్నాయ నే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పుడు పార్టీ నేతలు వస్తే తమ పార్టీ లోకి లేదంటే అదే పార్టీలో ఉంటూ తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయించాలని కోరుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కింది స్థాయి కార్యకర్తలు ఓ పార్టీ ఉంటూ మరో పార్టీలకు సహకరించేవారు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు గడువు కేవలం వారం రోజులే ఉండడంతో గెలుపే ధ్యేయంగా వ్యూహ , ప్రతి వ్యూహాలతో ప్రధాన పార్టీల అభ్యర్థులే ఫాలో అవుతున్నారని ఆయా పార్టీ నేతలే పేర్కొంటున్నారు. క్షేత్ర స్థాయిలో

మిగతా 2లో..

## మానవత్వం మంట కలిసిన వేళ

- హనుమకొండ జిల్లాలో దారుణ ఘటన
- ప్రాణాలతో ఉన్న అడశిశువును పూడ్చి పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

2 లో





2 లో

## ఈవీఎం కమిషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

## పార్లమెంట్ నియోజక వర్గంలోని ఐదు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియంల రెండవ రాండమైజేషన్ పూర్తి

రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



7 లో

# రాయబారాలు....

మొదటి పేజీ తరువాయి..

బాగా పని చేయాలని అంత కంటే ఎక్కువగా పక్క పార్టీల నేతలతో టచ్‌లో ఉండాలని వారు కోరుతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ తరహా వాతావరణం ఒకటి రెండు చోట్ల కనిపించగా లోక్ సభ ఎన్నికల నాటి కి పూర్తిగా వెళ్లాను కుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఓ పార్టీలో ఉంటూ మరో పార్టీ నేతలతో టచ్‌లో ఉండటానికి ప్రధాన కారణం అందరికి తె లిసిందే. ముఖ్యంగా గులాబి కోటరిపై కన్నేశారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇటీవల చాలా మంది నేతలు హస్తం గూటికి చేరారు. ప్రస్తుతం మరి కొందరు హ స్తం, కమలం పువ్వు గూటికి చేరారు. ప్రస్తుతం మరి కొందరు నేతలను చేర్చ కోని ఓట్ల బ్యాంకు తమ వైపు మలుచుకునే వ్యూహం రెండు పార్టీలో కనిపిస్తోంది. అయితే అభ్యర్థులు కార్యకర్తల వరకు సంబంధాలు ఉండడంతో మెజార్టీ ఓట్ల కైవసానికి యత్నిస్తున్నారనే చర్చలు వినివస్తున్నాయి. లేదంటే అదే పార్టీలో ఉంటూ తమకు ఓట్లు వేయించేందుకు పావులు కదుపుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికలలో పోటీలో నిలబడిన నేతలు పార్టీలు మారి బరిలో నిలిచారు. దీంతో వారు పార్టీని వీడినా ఆ పార్టీల నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారనే ఊహాగానాలు ఆ పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు మొదలు కుని ముఖ్యులు ఇతర పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఇదే వారికి వెసులుబాటుగా మారి పాత నేతలతో టచ్‌లో ఉండి చర్చలు కొనసాగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఎన్నికలు గడువు దగ్గర పడుతున్న కొద్ది మూడు ప్రధా న పార్టీలు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి.ఇంకా వారం రోజులు మాత్రమే ఎన్నికల ప్రచారానికి సమయం ఉంది. దీంతో అభ్యర్థులు శాసన సభ సెగ్మంట్ల పరిధిలోని అన్ని మండలాల్లో నాలుగైదు గ్రామాలకు ఒక కమిటీని , మున్సిపాలిటీల్లో వార్డులు, డివిజన్ల వారీగా కమిటీలు వేసుకొని క్షేత్ర స్థాయిలో ప్రచారం చేస్తు ఓటింగ్ శాతం వృద్ధి సారిస్తున్నారు. తమ పార్టీ ఎంపి అభ్యర్థుల గెలుపు లక్ష్యంతో పాటు స్థానికంగా తమ ఉనికిని చాటుకునేలా కార్యకర్తలు పోటా పోటీగా పని చేస్తున్నారు. గత శాసన సభ ఎన్నికల్లో తమ గ్రామాల్లో సాధించిన ఓట్ల ను పరిగణన లోకి తీసుకుని ప్రచార వ్యూహాలను రూపొందించుకుని క్షేత్ర స్థాయిలోకి వెళ్లుతున్నారు. శాసన సభ ఎన్నికల్లో ఆయా నాయకులు , కార్యకర్తలు తమ ప్రాంతాల్లో వచ్చిన ఓట్లను బూత్ల వారిగా సరి చూసుకుని ప్లస్ లు, మైనస్ ల ను బేరీజు వేసుకుని ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుత త్రిముఖ పోరులో గెలిచి నిలిచేదవరో వేచి చూడాలి.

## మానవత్వం మంట కలిసిన వేళ

ఆత్మకూర్ :మే 04, (సూర్య న్యూస్): మానవత్వం మంట కలిసింది అభం శుభం తెలియని నవజాత పురిటి శిశువును ప్రాణం ఉండగానే పాతిపెట్టిన సంఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుకొండ గ్రామ శివారులోని చెరువు సమీపంలో బ్రతికి ఉన్న ఆడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పూడ్చి వేసి వెళ్లారు ఉదయాన్నే పని కోసం వెళ్లిన ఉపాధి హామీ కూలీలకు శిశువు కనిపించడంతో బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలం చేరుకొని హుటా హుటిన శిశువును ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై పోలీసు లు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ సంఘటనపై గ్రామస్తులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఈ పాపాన్ని ఒడిగట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

## ఈవీఎం కమిషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 4 మేజర్ న్యూస్ సూర్య: ఈవీఎంల కమిషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు రాకుండా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నుండి కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించనున్న కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు కమిషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకుండా కమిషన్ ప్రక్రియ జరగాలన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి అభ్యర్థి గుర్తును ఈవీఎం మిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని,3 ఈవిఎం మిషన్ల ఏర్పాటు చేయడం జరుగుతున్నందున సీరియల్ నెంబర్ తప్పకుండా ప్రచురించాలన్నారు. ఈవీఎం కమిషన్ తర్వాత నిశితంగా పరిశీలించి సీల్ వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్.ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడాలి

**శిక్షల శాతం గణనీయంగా పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉంది**

**నేరస్తులకు శిక్షలు పడటంలో తెలంగాణలోనే కమిషనరేట్ పోలీసులు మొదటి స్థానంలో ఉండాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 04 మేజర్ న్యూస్: నేరానికి పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాల్లో నేరస్తులకు కోర్టులో యావ జ్జీవ కారాగార శిక్ష విధించ డంలో విశేష కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,దర్యాప్తు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి సిపి అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కోర్టు విధులు నిర్వహించే పోలీస్ అధికారులు కోర్టు బాధితుల కు పోలీసుల వారధిగా నిలుస్తూ శిక్షల శాతం ఘనణీయంగా పెంచాల్సిన బాధ్యత పోలీస్ సిబ్బంది పై ఉందని చెప్పారు. నేరం చేస్తే తప్పక శిక్ష పడుతుందనే నమ్మకాన్ని నేరస్తులకు భయం కలిగించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా నేరస్తులకు కోర్టులో శిక్ష పడటం ద్వారా బాధితులకు కొద్ది వరకు స్వాంతన చేకూరడంతో పాటు పోలీసులపై నమ్మకం , గౌరవం పెరుగుతుందని తెలిపారు. మహిళలు, చిన్నారుల పై దాడుల కు పాల్పడిన నేరస్తులకు తప్పక శిక్ష పడేందుకు కోర్టు డ్యూటి పోలీస్ అధికారులు, దర్యాప్తు పోలీస్ అధికారులు తీవ్రంగా కృషి చేయాలని చెప్పారు. గ్రేవ్ కేసుల్లో నేరస్తులకు వంద శాతం శిక్ష పడేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని, రానున్న రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి నేరస్తుల కు శిక్షలు పడటంలో తెలంగాణ లోనే వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రధమ స్థానంలోఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సమావేశంలో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, డిప్యూటి డైరెక్టర్ ప్రాసిక్యూషన్ ఎం. సత్యనారాయణ, సిసిఆర్ బి ఏసిపి డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు, గణేష్ , మామునూర్ ఇన్స్ స్పెక్టర్ అశోక్, అడిషనల్ పిపిలు రంజిత్, రాజమ ల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

**పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ**



పరకాల, మే 04, మేజర్ న్యూస్: వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు 36,37,38,39,42,43,44,64 పోలింగ్ బూత్‌లలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనం తరం సోదా అనిత రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమం

## చల్లాను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి



పరకాల, మే 04, మేజర్ న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిశనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమ కొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూర్తి సహకారి అందించాలని కోరారు. తన పూర్తి మద్దతు ఉంటుందని చల్లా ధర్మారెడ్డి తెలుపుతు రాకేష్ రెడ్డికి చల్లా శుభాకాంక్షలు తెలిపారు.

# దేశం కోసం మోడీ... మోడీ కోసం మనం

కమలం పువ్వుని గెలిపించండి

ఆరూరిని రమేష్‌ను ఆదరించండి

వరంగల్ ను ప్రగతి పదంలో ముందు ఉంచండి

మహిళలకు నెలకు 2500, వృద్ధులకు 4000,రాకపాయె

వికలాంగులకు నెలకు6000 యేమాయె

నూతన వధువుకు లక్ష రూపాయలు తులం బంగారం.రాకపాయె

గ్యాస్ సబ్సిడీ 500, ఉచిత కరెంటు బిల్లు, యెటుపాయె

రైతుబంధు రైతు రుణమాఫీ అటుకెక్కిస్తే వి

కాంగ్రెస్‌ను నమ్మకు బిజెపికి ఓటు వేయండి



తొర్రూర్ మే 5.మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలం బిజెపి అర్బన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు అలిసేరి రవిబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలో భారత్ దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టి ప్రగతి పదంలో దేశాన్ని ముందుంచి ఆర్థిక సామాజిక వైద్య విద్య రక్షణ పొరుగుదేశాలతో స్నేహభావం, అన్ని రంగాలలో దేశాన్ని అగ్ర పదంలో వుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని పీఠాన్ని అధిరోహించే నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో బిజెపి పార్టీని ఆదరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఆరోరి రమేష్ ను కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయగలరని కోరుచున్నాను. రాష్ట్రంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కి ప్రేక్షక పాత్ర వహిస్తుంది అని అన్నారు. రైతులకు రుణమాఫీ లేదు రైతు బంధు లేదు, దళితులకు దళిత బంధువు లేదు, పెళ్లి చేసుకుని నూతన జంటకు లక్ష రూపాయలు లేవు తులం బంగారం ఇవ్వలేదు, గ్యాస్ కు 500 సబ్సిడీ ఇవ్వలేదు ఉచిత కరెంటు బిల్లు అటకెక్కించటం ఖాయం మహిళలకు 2500 ఇస్తానని ఇప్పటి ఇవ్వలేదు వృద్ధులకు 4,000 మాట వికలాంగులకు 6000 మాట నిలబెట్టుకోలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ఆఖరి పార్టీ ని తెలంగాణ ప్రజల చిత్తుచిత్తుగా ఓడించి భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి మరొక్కసారి శ్రీ నరేంద్ర మోడీ గారిని ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞులైన ఓటర్ మహాశయులను కోరమైనది.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట.మే04(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కే.యన్.ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత నరసింహ రెడ్డి అత్తమ్మ వీరమల్ల వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం అదే గ్రామానికి చెందిన సింగాపురం నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మరియు మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గీసుగొండ ' మహాలక్ష్మి 'లకు దక్కని ఉచిత బస్సు ప్రయాణం

### బస్సు సర్వీసులు కల్పించాలని మహిళలు, విద్యార్థుల విన్నపం

### ప్రయివేటు వాహనాల్లోనే ప్రయాణాలు



గీసుగొండ మే 4(మేజర్ న్యూస్ సూర్య ) తెలంగాణ ప్రభుత్వం మహిళల కొరకు ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం గీసుగొండ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల మహిళలకు అందుబాటులో లేదు.మండలంలోని మనుగొండ ,రాంపురం, చంద్రయ్యపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు రావడం లేదని మహిళలు తెలిపారు. చేసేది ఏం లేక ఇతర వాహనాల్లో ప్రయాణం చేస్తున్నమని అన్నారు.గతంలో బస్సులను నడిపారని, ప్రస్తుతం బస్ సర్వీస్ లు లేక ప్రైవేటు వాహనాల్లోనే ప్రయాణిస్తున్నామని త్ల చెప్పారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూపి ఆర్టీసి అధికారులతో మాట్లాడి గీసుగొండకు బస్సు సర్వీసులు పునరుద్దించాలని కోరారు.

## పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ సభ్యులుగా కత్తి స్వామి



గూడూరు ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ హైదరాబాద్ నామినేటెడ్ పార్లమెంటు ఎలక్షన్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్స్ సభ్యులను నియమించారు మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో 1.మేకల వీరన్న 2కత్తి స్వామి 3 ఎస్ నాగేశ్వరరావు లను నియమించినట్లు కపిలవాయి దిలీప్ కుమార్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీగా నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన ఏఐసీసీ నాయకులు స్పోక్స్ పర్సన్ కత్తి వెంకటస్వామికి మహబూబాబాద్ మాజీ కేంద్రమంత్రి మహ బూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ కి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెన్నరెడ్డి భరత్ చంద్రర్ రెడ్డిగారికి మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ మురళి నాయక్ టీపీసీసీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానానికి తన నియామకా నికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



## కావ్య గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట. మే 04(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈనెల 13వ తారీకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి కడియం కావ్య గారిని అలాగే దేశంలో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయుటకు అత్యధిక మెజారిలతో ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైసా సురేష్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కౌన్సిలర్ సుధీర్ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణ రెడ్డి, కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పోశాల వెంకన్న, సిలువేరు శ్రీధర్, శ్రీపాద సతీష్, మండల మరియు టౌన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్



తొర్రూర్ మే 4 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోరుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ,ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ .రాజశేఖర్, పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో పట్టణ ప్రజలు గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రగతి పదంలో ముందు ఉంచుతారని, నియోజకవర్గ ప్రజలకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ తో పాటు తొర్రూర్ మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎండతీవ్రతకు విద్యుత్ మీటర్ రీడర్ల పరిస్థితి దారుణం

## మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్ డిమాండ్



వర్ధన్నపేట మే04(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండల కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండతీవ్రతకు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లు విలవిలలాడుతున్నారు. తప్పకుండా టైం కు పనిచేయాల్సిందేనని యాజమాన్యం ఒత్తిడి పనిచేయకపోతే ఈ ఎండలకు బ్రతికే పరిస్థితి లేదు చాలిచాలని జీతాలతో ఇంట్లో గడవని పరిస్థితి. ఈ ఎండకాలంలొనైనా పనిదినాల పెంచాలని యాజమాన్యానికి ఎన్నోమార్లు వినతిపత్రాలు ఇచ్చిన ఎటువంటి సమాధానం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న మీటర్ రీడర్లలో ఇటీవల గురువారం రోజున ఎనిమిది మంది శుక్రవారం రోజు సాయంత్రం వరకు ఐదుగురు శనివారం మధ్యాహ్నం ముగ్గురు మీటర్ రీడర్లు వడదెబ్బకు గురై ఆసుపత్రిపాలుకావడం జరిగింది. దయచేసి ఇప్పటికైనా యాజమాన్యం మీటర్ రీడర్ల పరిస్థితిని అర్థం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా బిల్లింగ్ తేదీని ఏర్పాటు చేయగలరు.ఇప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా తేదిని ఇవ్వగలరని వేడుకుంటున్నాము. లేని పక్షంలో మీటర్ రీడర్లకు ఆనారోగ్యంతో ఏదైనా జరిగితే వారి పూర్తి భాద్యత యాజమాన్యం వహించాలని మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్ డిమాండ్ చేస్తున్నాం అని విలేఖర్ల సమావేశంలో తెలిపారు.

# మహిళల కోసం ప్రత్యేక సేవింగ్ అకౌంట్ కెనరా ఏంజెల్

**10 లక్షల వరకు క్యాన్సర్ కెరియర్ ఇన్సూరెన్స్**

**26 లక్షల వరకు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్**

**మహిళా కష్టమర్లకు ఈ అకౌంట్ గొప్ప అవకాశం**

**కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్**



తాడ్వాయి మే 04, సూర్య(మేజర్ న్యూస్): కెనరా ఏంజెల్ పేరుతో మహిళలకు ప్రత్యేక సేవింగ్ అకౌంట్ ని కెనరా బ్యాంకు ప్రవేశ పెట్టిందని కెనరా బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.18 నుండి 70 సంవత్సరాల మహిళా కస్టమర్ల కోసం కెనరా బ్యాంక్ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు ఎక్కువగా వచ్చే వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు ఇన్సూరెన్స్ కవరేజ్ లో భాగంగా కెనరా బ్యాంక్ అందిస్తున్నదని అన్నారు. కెనరా ఏంజెల్ అకౌంట్ ను తీసుకోవడం ద్వారా పది లక్షల వరకు క్యాన్సర్ కేర్ ఇన్సూరెన్స్ కవర్ ఉంటుందని,అదేవిధంగా 26 లక్షల వరకు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కూడా కవర్ అవుతుందని తెలిపారు.ఈ అకౌంట్ తీసుకోవడానికి 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు ఉన్న మహిళా కస్టమర్లందరూ అర్హులని దీనికి గాను 5000 మినిమం బాలన్స్ తో అకౌంట్ ఓపెన్ చేయడం ద్వారా మహిళలకు ఈ లబ్ధి చేకూరుతుందని వివరించారు. అంతేకాకుండా మహిళా కస్టమర్లతో పాటు కుటుంబంలో ఒకరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఇంటింటికి గడపగడపకు విస్తృత ప్రచారం



వెంకటాపురంవెంకటాపురం నూగూరు మే 4,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మండల పిఏసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, భద్రాచలం బీబ్లకు అధ్యక్షులు చిడెం సాంబశివరావ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్యం సునీల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం మండలంలో జగదాంబ థియేటర్ సెంటర్ లో ఇంటింటికిగడపగడపకు తిరిగి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, ఇందిరమ్మ రాజ్యం నెలకొలిపి తెరుతామణి ఇక మోడీ ఇంటికి పోవడం ఖాయమని ఆయన అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి మండలంలో మంచి మెజారిటీ తీసుకురావాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి గార్లపాటి రవి



ధనపనేని నాగరాజు రమేష్ బాబు మద్దకూరి ప్రసాద్ పుల్లగుమ్మి జగన్మోహన్రావు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ దీక్షలో పాల్గొనడానికి వెళ్ళిన వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట మే04(మేజర్ న్యూస్ సూర్య); గాంధీ భవన్లో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరా ప్రి తం రాజ్యాంగ పరిరక్షణ కోసం దీక్ష చేపట్టారు ఈ దీక్షలో పాలుగొనేందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్ళారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గాబ్బెట్ట బాబు, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గుండె రఘుపతి,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమొగిలి,వర్ధన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లె పాక సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాంధికా ఏళ్లస్వామి,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు ఐత యాకంతం,పారనంది రాజు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తాటికాయల కుమారస్వామి, సీనియర్ నాయకులు చిటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకే విద్యుత్ అవగాహన వారోత్సవాలు

## మండల విద్యుత్ శాఖ ఏఈ పాండు నాయక్

నర్సింహులపేట, మే04 సూర్య మేజర్ న్యూస్. ప్రమాదాల నివారణకే విద్యుత్ అవగాహన వారోత్సవాలు.విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ,ప్రజలు, జంతువుల ప్రాణాలు రక్షించేందుకు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని నర్సింహులపేట మండల విద్యుత్ శాఖ అధికారి పాండు నాయక్ తెలిపారు.శనివారం మండలంలోని కొమ్ములవంచ విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు.సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆదా చేయడంతో పాటు,ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.ముఖ్యంగా రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన విద్యుత్ శాఖ అధికారులకు,సిబ్బందికి సమాచారం అందించాలని సొంత పనులతో ప్రమాదాల బారిన పడొద్దని అని విజ్ఞప్తి చేశారు. రైతులు వరి పొలాలలో వంగిన స్తంభాలు,వేలాడుతున్న కరెంటు తీగలు సరి చూసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రజలు,జంతువుల ప్రాణాలు రక్షించేందుకు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రాబోయే వర్షాకాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్నందున రైతులకు,విద్యుత్ వినియోగదారులు అందరికీ విద్యుత్ ప్రమాదాల నివారణ సూచనలు తెలియజేశారు.మే 1 నుండి 7 వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్లు కిషన్,లైన్ మెన్ లు మంగీలాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై

# నివేదికలు అందజేయాలి

### జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్



మహబూబాబాద్ ప్రతినిధి, మే4,మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ పరిధి లోని ఏడు అసెంబ్లీ నియోజకర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో పార్ల మెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ అసిస్టెంట్ ఎన్నికల అధికారులు ఎన్నికల నివేదికలను తయారు చేసి పంపించాలని సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు పాటిస్తూ ఆదివారం జరగబోయే హోం ఓటింగ్ సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 పార్లమెంట్ నియోజక వర్గాలలో 85+ ఓటర్లు 679, పి డబ్ల్యూ డి ఎస్ ఓటర్లు 718 ఉన్నారని అన్నారు. మొత్తం హోమ్ ఓటింగ్ కు 1397 ఓటర్లకు హోమ్ ఓటింగ్ నిర్వహించుటకు కార్యాచరణ పూర్త యిందని అన్నారు.మొత్తం 106 రూట్స్ తో 105 టీమ్ లతో హోమ్ ఓటింగ్ నిర్వహనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి బాలరాజు, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.





## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ములుగు డిఎస్పీ



గోవిందరావుపేట, మే 4 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం ములుగు డిఎస్పి ఎం రవీందర్ పరిశీలించారు. డీఎస్పీ వెంట పసర సీఐ శంకర్ , ఎస్సు అచ్చ కమలాకర్లు ఉన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా మండలం లోని సమస్యాత్మకమైన చల్వాయి, పసర పోలింగ్ కేంద్రాలను మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, రంగాపూర్ ముత్తాపూర్, ప్రాజెక్ట్ నగర్ పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో ఆయా పోలింగ్ సెంటర్స్ లో గతం లో జరిగిన ఎన్నికల గురించి అడిగి తెలుసుకోని ఎన్నికలు సజావుగా జరగటానికి సీఐ, ఎస్సులకు తగు సూచనలు చేయడం జరిగింది.

## భారసకి భారీ షాక్

### బిఆర్ఎస్ పార్టీకి మండల అధ్యక్షులు నున్నా రమణ రాజీనామా



డోర్నకల్ మే 4: మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్నా తరుణంలో భారస కి భారీ షాక్ తగిలిందిఆ పార్టీ మండల అధ్యక్షులు నున్నా.రమణ బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేశారు.మహబూబాబాద్- డోర్నకల్ రోడ్డు లో గల ఓ హోటల్ ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి తను పార్టీ అధ్యక్ష పదవికి,పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ 2014 నుంచి నేటి వరకు తనను, ఆర్థికంగా, మానసికంగా వేదిస్తుందని,ఎమ్మెల్సీ పదవి ఇస్తామని తనను ఆర్థికంగా నష్టపరిచి, మానసిక ఆవేదనకు గురి చేశారని,1990 నుంచి నేటి వరకు నియోజకవర్గ రాజకీయల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాని తనను మోసం చేసినందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్.కవిత కు పంపినట్లు తెలిపారు.



## కడియం కావ్యాను గెలిపించాలని ఇంటింటా ప్రచారం




పర్వతగిరి (మే 4) సూర్య న్యూస్: కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యం గెలిపించాలని పర్వతగిరి మండలంలోని జమాల్ పురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు హస్తం గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షు లు కనకయ్య యాదవ్ గ్రామ అధ్యక్షుడు గోదారి యాకయ్య సీనియర్ నాయకులు బాల్య కొమురయ్య రాజు పిడుగు రాంబాబు అడ్డూరి సోమయ్య గోదారి నరేష్ గోదారి రాజు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పురస్కారానికి ఎంపికైన అప్పినపల్లి భాస్కరాచారి



హనుమకొండ, మే 4 మేజర్ న్యూస్: తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాలకు గాను ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భాస్కరాచారి వివిధ హోదాల్లో సామాజిక,సాంఘీక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ నెల 19న ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలులో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా భాస్కరాచారికి పురస్కారం ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు మాతృవియోగం



మహబూబాబాద్ ప్రతినిధి,మే 4,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మి బాయి (100) కన్ను మూశారు. కొంత కాలం తో అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం మధ్యాహ్నం 2:45 నిమిషాలకు వరంగల్ అరవింద హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు.మే 5 ఆదివారం హన్మకొండలో అంత్యక్రియలు జరగనున్నాయి. లక్ష్మి బాయి మరణ వార్త తెలియగానే పలువురు కాంగ్రెస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

# లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా పెంచాలి
## ఎన్నికల ఖర్చుల వివరాలను ప్రతిరోజూ అందించాలి
## సి - విజిల్ యాప్ ద్వారా ఎన్నికల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలి
## భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ



జనగామ అర్బన్, మే 04, మేజర్ న్యూస్: అధికారులు పారదర్శకంగా ఎన్నిక లను చేపట్టాలని, జవాబుదారీతనంతో పని చేయాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ అన్నారు.శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ సీతారాం లతో కలిసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ లోక్ సభ ఎన్నికల విధుల నిర్వహణ పనితీరుపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా



ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ రోజు వారీగా నివేదికలను నిర్దేశించిన సమయంలోనే అందజేయాలన్నారు. మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిని నియంత్రించేందుకు చెక్ పోస్ట్ లపై గట్టి నిఘా పెంచాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ , స్టాటిక్ సర్వేలెన్స్ , వీడియో సర్వేలెన్స్ టీంలు పకడ్బందీగా పనిచేయాలని సూచించారు. సీ-విజిల్ యాప్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందిచాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేయాలని, లైసెన్స్ లేని బెల్ట్ షాపులను అధిక సంఖ్యలో గుర్తించి సీజ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రచార సమావేశాలను పూర్తిస్థాయిలో వీడియో కవరేజీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు 1950 కాల్ సెంటర్ కు వచ్చే ప్రతి ఒక్క ఫోన్ కాల్ కు వెంటనే స్పందించాలని, ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. బ్యాంకుల ఖాతాల లావాదేవీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎన్జీవోలకు సంబంధించి ఖాతాల లావాదేవీల వివరాలపై తక్షణం నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమీకృత కంట్రోల్ రూంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా సీ-విజిల్ కు సంబంధించి ఫిర్యాదుల వివరాలను సంబంధిత టీమ్ ను అడిగి తెలుసుకున్నారు. సి - విజిల్ యాప్ ద్వారా వచ్చే ఎన్నికల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ల పని తీరును పర్యవేక్షించారు. స్టాటిక్ సర్వేయిలన్స్ టీమ్ పని విధానాన్ని సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, తగు సూచనలు చేశారు. 1950 కాల్ సెంటర్ ను సందర్శించి, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ మేరకు పోలింగ్ (మే 13)కు చివరి 72 గంటలు ఎంతో ముఖ్యమని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా చెక్ పోస్టులు 3ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. సమీక్షా సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఎలెక్టోరల్ రోల్ నోడల్ అధికారి, డీఆర్డీఓ మొగులప్ప, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వై. రాజేందర్ రెడ్డి, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి కుమారస్వామి, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, ఇతర సంబంధిత నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మానుకోట ఎంపీగా బలరాముడి గెలుపు ఖాయం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి



గూడూరు ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట ఎంపీగా బలరాముడు గెలుపు ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు శనివారం రోజున బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో లైన్ తండా వంపుతాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర మాన్సింగ్ అధ్యక్షతన గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమి లేదని రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు కన్నబోయిన వెంకన్న, మండల నాయకులు చల్ల వెంకట్ రెడ్డి,మందుల సారయ్య, పెసర శివ,కట్ల విష్ణు, హెచ్ శివ, పొంగుల కొండ సంపత్, బానోతు రమేష్ ,పూర్ణచందర్,మంజ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ధారావత్ రమేష్, యువ నాయకులు మూడు మహేష్,వీరేందర్ బిట్టు, బొసింగ్ వెంకన్న, వినోద్, రవి, దారావత్ రవి,వాంకుడోత్ సురేష్, మంజ మాల్ సింగ్, మూడు ఈర్య, బానోతు సురేష్,మూడు వాల్యా,రామారావు భూక్య వెంకన్న ధారావత్ ద్యాంజ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ అప్పయ్య




ఏటూరునాగారం మే 4మేజర్ న్యూస్ సూర్య : ఆకస్మిక స్థానిక లో భాగంగా శనివారం రోజున డి ఎం హెచ్ ఓ అప్పయ్య చల్వాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనకి చేయడం జరిగింది. తనకిలో భాగంగా మొదటగా హాజరు పట్టికను పరిశీలించి ఫార్మసిస్ట్ మరియు ఎల్టిల సిగ్నేచర్ లేకపోవడంతో



మెడికల్ ఆఫీసర్ గారిని అడగగా ఫార్మాసిస్ట్ ఈరోజు టీకాల సరఫరా కొరకు ఏటూర్ నాగారం ఆస్పత్రిలో గల ఐ ఎల్ ఆర్ సెంటర్ లో ఉన్నారు అని సమాధానం ఇచ్చారు అలాగే ఎల్టి గురించి అడగగా ఈరోజు సెలవుల్లో ఉన్నారని సమాధానం ఇచ్చారు అలాగే ఆయుర్వేదిక్ డాక్టర్ మరియు ఫార్మసిస్టులు గైరాజర్ ఉన్నందున వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు తర్వాత వేసవికాలం అయినందున ఒకవైపు జిల్లా వ్యాప్తంగా ఆశాల ద్వారా 100 రోజుల పని స్థలాల్లో లబ్ధిదారులకు ఓఆర్ఎస్ పంచిపెడుతున్నందున ఎన్ని ఓఆర్ఎస్ పాకెట్ ఉన్నాయని అడగ గా ఏడు వేలు ఉన్నాయి అని గ్రహించడం జరిగింది. అలాగే కుక్క కాటుకు సంబంధించిన మందు వాల్స్ మరియు పాము కాటుకు సంబంధించిన 35 వీఆల్స్ ఉన్నాయని తెలుసుకోవడం జరిగింది తర్వాత మెడికల్ ఆఫీసర్ మోటార్ పైపు పగలడం వలన నీరు ట్యాంక్ లోకి వెళ్లడం లేదని చెప్పగా పరిశీలించి ఆ సమస్యను మీరే సరి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది ముఖ్యంగా మెడికల్ ఆఫీసర్స్ కి సిబ్బందికి వేసవి వడదెబ్బ కు సంబంధించి వాళ్ళు సూచనలు ఇచ్చి వాటినే ఆశల ద్వారా మరియు ఏఎన్ఎం ల ద్వారా మరింత అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగింది డి ఎం ఎం హెచ్ ఓ తో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమలత స్టాప్ సిస్టర్ లు ఉన్నారు.

# పార్లమెంట్ నియోజక వర్గంలోని ఐదు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియంల రెండవ రాండమైజేషన్ పూర్తి




## రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య మే( 4 ): ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రానున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన నిర్వహించ నున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హలులో సాధారణ ఎన్నిల పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్ సమక్షంలో వివిధ పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఐదు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్ లో గల 295 పోలింగ్ బూత్ లకు 1106 బ్యాలెట్ యూనిట్లు, 368 కంట్రోల్ యూనిట్లు, 413 వివి ప్యాట్ లను, పాలకుర్తి లోని 296 పోలింగ్ బూత్ లకు 1110 బ్యాలెట్ యూనిట్లు, 370 కంట్రోల్ యూనిట్లు, 414 వివి ప్యాట్ లను, వరంగల్ తూర్పులోని 230 పోలింగ్ బూత్ లకు 862 బ్యాలెట్ యూనిట్లు, 287 కంట్రోల్ యూనిట్లు, 322 వివి ప్యాట్ లను, వర్షన్నపేటలోని 279 పోలింగ్ బూత్ లకు 1046 బ్యాలెట్ యూనిట్లు, 348 కంట్రోల్ యూనిట్లు, 390 వివి ప్యాట్ లను,భూపాలపల్లి లోని 317 పోలింగ్ బూత్ లకు 1208 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 459 వివి ప్యాట్ లను, బియు లు, సియు లు 125 శాతం, వివి ప్యాట్లు 140 శాతంఆన్లైన్ ద్వారా కేటాయించడం జరిగిందిని, మిగిలిన పరకాల, వరంగల్ పశ్చిమ అసంబ్లీ సెగ్మెంట్లకు ఆదివారం ఇవియంల రెండవ రాండమైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది వివిధ రాజకీయ




పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం తపాల శాఖ పోస్ట్ ద్వారా స్వీకరించే సర్వీస్ ఓటర్ల బాలట్ పేపర్లను భద్రపరిచే బ్యాలెట్ పేపర్ బాక్స్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డీఓ సిదం దత్తు, కాలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, విజయ్ సాగర్పోటీలో ఉన్న రాజకీయ పార్టీల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

## పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

## ఎంపీ ఎన్నికల ఇంటింటా ప్రచారం

పెద్ద వంగర 04,సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం లో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు.పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఝాన్షమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వడ్డెకొత్తపల్లి గ్రామం జనసంద్రంగా మారిం ది. ఝాన్సి రాజేందర్ రెడ్డి ని డప్పుసప్పులతో గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్దఎత్తున స్వాగతం పలికిన వడ్డెకొత్తపల్లి గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సాహం ఉత్తేజం చివరి వరకు ఇలాగే ఉండాలి, గట్టిగా కష్టపడండి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో వడ్డెకొత్తపల్లి గ్రామంలో 357, పోచారం గ్రామంలో 158 మెజారిటీ అందించారన్నారు. అంతకు రెట్టింపు మెజారిటీ పార్లమెంట్ ఎన్నికల్లో అందించాలన్నారు.మీ గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేసే బాధ్యతా తనదని,మన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధు



లు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు



## ఐదుగురికి హోమ్ ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్



ఏటూరు నాగారం. మే 4మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మొదలైంది. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎన్నికల అధికారి హోమ్ ఓటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పిడబ్ల్యుడి నోడల్ అధికారి స్వర్ణలత స్థానిక సిడిపిఓ హేమలత, టీం సభ్యులు ఓ టర్ల వద్దకు చేరుకున్నారు. ఐదుగురు ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పించారు. దివ్యాంగులు వయవృద్ధులు అనగా 85 ఏళ్ల వయసున్న వృద్ధులు పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగులకుఈ అవకాశం ఉంటుందన్నారు.12డి ఫామ్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఓటర్కు ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు . దివ్యాంగులు వయవృద్ధులు వారి ఓటు హక్కును వినియోగించుకొని ఇతర ఓటర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వీరికి అన్ని సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు స్థానిక పంచాయతీ కార్యదర్శి రమాదేవి బిఎల్వోలు సరోజ, లలిత కుమారి, ఎన్నికల పోలింగ్ అధికారులు అశ్విన్, లక్ష్మీనారాయణ గ్రామపంచాయతీ సిబ్బంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బకు ఇద్దరి మృతి

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట మే 4 (సూర్య మేజర్ న్యూస్): వడ దెబ్బకు గురై ఇద్దరు మృతి చెందిన సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. గత కొద్ది రోజులుగా కొడుతున్న ఎండల తీవ్రతలకు వడ దెబ్బకు గురై ఇదే గ్రామానికి చెందిన యువకుడు ఆకుల భాస్కర్(25), హరియా నాయక్ తండా కి చెందిన వృద్ధుడు బాదావత్ నర్సింహ(100) అనే శతాధిక వృద్ధుడు మృతి చెందారు.బాధిత కుటుంబాలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, తాజా మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ లు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, పెద్దమ్మల రాజేందర్, బాదావత్ చందర్, గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క, ఒంటరి రాజు, కరెడ్ల రవి, కరెడ్ల శివ, అశోక్, బాదావత్ సురేష్, పడిదం రాకేష్, దేవా, మూడు వీరు, ఈర్ల వీరన్న, రాజు, రమేష్, భద్రమ్మ, కమలమ్మ, పాల్గొన్నారు.



## వరంగల్‌లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వరంగల్లో వంద శాతం విజయం బీఆర్ఎస్దేనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం నడికూడ మండలం వరికోల్, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, నడికూడ గ్రామాలలో బిఆర్ ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్సభ ఎన్నికల్లో వరంగల్ లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇటు కాంగ్రెస్కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని అన్నారు.మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అధికార కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఇప్పటికే ఆ పార్టీపై ప్రజాగ్రహం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదని విమర్శించారు. వరంగల్లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు నందికొండ గణపతిరెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి,భీముడి నాగిరెడ్డి,తిప్పర్తి సాంబశివ రెడ్డి,నల్లెల లింగమూర్తి,గురిజపల్లి ప్రకాష్ రావు,మేడిపల్లి శోభన్, సుదాటి వెంకటేశ్వర్ రావు,చందా కుమారస్వామి,మాజీ ఎంపిటిసిలు,సర్పంచులు, యూత్ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు కోసం ప్రచారం

### మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దాంహుస్సేన్ గ్రామశాఖ అధ్యక్షులు కారం శీనివాస్ రెడ్డి



వేలేరు, మే 04 సూర్య న్యూస్: మండలం కేంద్రంలో – వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ నాయకులను కలుపుకొని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించి 6 ఆరు గ్యారెంటీల గురించి మరియు 5 న్యాయ గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.బ్యాలెట్ లో నంబర్ 2 కడియం కావ్య చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలి అని కోరడం జరిగింది. ఈ౯పచారంలో వార్డు మెంబర్ బైరి అనిల్, సిపిఐ ౯ పదాన కార్యదర్శి గడ్డమీది శంకర్, యూత్ ఉపాధ్యక్షులు అక్కల౯పశాంత్, ౯పదాన కార్యదర్శి జెట్టి అరవింద్, గంగుల రణధీర్ రెడ్డి,మైనారిటీ సెల్ ఆరిఫ్,మూడపు రాజు, కృపాసాగర్, అజయ్, శివ౯పసాద్, రంజిత్, కరుణాకర్, సొంపెల్లి౯పశాంత్ అత్తెన అఖిల్, అజ్జుమియా,శకిల్,బొల్లం రాజు,రఫీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో కారు జోరుగా ప్రచారం



### కవితమ్మకు బ్రహ్మ రథం పడుతున్న ప్రజలు

గూడూరు ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): శనివారం రోజున బారస రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ బారసా ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితమ్మ మండల బారాసా నాయకులతో కలిసి గూడూరు అయోధ్య పురం పొనుగోడు రాజుల గట్టు మదనాపురం బొల్లెపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాలోత్ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలను నమ్మొద్దని ఓటు వేస్తే మోసపోతారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వలస రాష్ట్ర నాయకులు బీరవెల్లి వేణుగోపాల్, మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రహీం పాషా, కె వేణుమాధవ్, కటార్ సింగ్, సంపత్ రావు, నూకల సురేందర్ , కిషన్, మండల బారాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

### టౌన్ అధ్యక్షులు రావుల మురళి

కేసముద్రం, మే 4 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి పిలుపునిచ్చారు. శనివారం టౌన్ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కేసముద్రం స్టేషన్ లోని గాంధీ సెంటర్, పెద్ద బజార్, రామాలయం వీధులలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించి త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఎండి తాజోద్దీన్,ఎండి రషీద్ ఖాన్, బనిశెట్టి వెంకటేష్,అల్లం నిరంజన్, ఎండి నవాజ్ అహ్మద్, చెడిపెల్లి ఎలేందర్, బాదావత్ సుమన్, బాణోత్ నరేష్,రామచం దర్,పరకాల కుమార్,తోట అఖిల్,మాద రమేష్,ఆగే వెంకన్న,బాల్ మోహన్, ఎండి నూరోద్దీన్, రామచంద్రు, శ్రీధర్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి మోడీతోనే సాధ్యం

### బిజెపి తోనే ఆదర్శ పాలన

### బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్



ఆత్మకూర్ మే 04, (సూర్య న్యూస్): అన్ని వర్గాల ప్రజల ఎస్సీ ఎస్టీ బీసీ రైతుల అభ్యున్నతి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంతోనే సాధ్యమని వరంగల్ బిజెపిపార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి పోచమ్మ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో అవినీతి కుంభకోణాలతో పాటు, నిత్యం సరిహద్దుల్లో బాంబుల మూతలు ఉగ్రవాదుల దాడులు తప్ప సాధించింది ఏమీ లేదని కాంగ్రెస్ పై మండిపడ్డారు. పది సంవత్సరాల ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచ దేశాల్లోనే దౌత్యపరంగా గొప్ప గౌరవ స్థానాన్ని సాధించిపెట్టిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ పాలనలో రైతుల ఖాతాల్లో 6000 రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట మహిళలకు ఉజ్వల జ్యోతి పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లో ఏర్పాటు కేంద్రంలోని మోడీ ప్రభుత్వ చలు వేనని ఆయన అన్నారు యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అలాగే కరోనా కష్టకాలంలో ప్రతి ఒక్కరికి ఉచిత రేషన్ బియ్యం తో పాటు, ఇచ్చి ఉచిత టీకాలను అందించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇన్ని అభివృద్ధి పథకాలు అమలు చేసిన బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి మోడీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఒక బీసీ బిడ్డచాయ్ వాలాగా ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి మోడీ అని కొనియాడారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిజెపి అభ్యర్థి పువ్వు గుర్తు పైన ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోపరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు, మాజీ మేయర్ రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు బిజెపి రాష్ట్ర నాయకులు మందు ఐలయ్య వంగా ల సమ్మిరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు బలవంతుల రాజు మాజీ అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఎంపిటిసి బయ్యా రామరాజు బిజెపి నాయకులు వంగా ల బుచ్చిరెడ్డి, టింగిలికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి మే 4 (మేజర్ న్యూస్): పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. పీఓలు, ఏపీవోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు






నిర్వర్తించే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది జిల్లాలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న మొత్తం 2364 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగిం చుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుండి రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ రావడం జరుగుతుందని తెలియజేశారు.



7 టేబుల్స్ ద్వారా 16 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, కలేక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు



**-వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**-చట్టవ్యతిరేక వ్యాపారులపై పోలీస్ నజర్**

**-పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు**

**-డిఎస్పి తిరుపతి రావు**

కురవి మే 4, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎన్ తిరుపతి రావు ఆధ్వర్యంలో కురవి పోలీసు స్టేషన్ పరిధిలోని మల్యాల గ్రామంతో పాటు శివారు తండాలు సాధుతండా, దాన్యాతండా, చోక్లాతండా, రేగడితండాలలో రూరల్ సీఐ సర్వయ్య , కురవి ఎస్సై గోపిలు కేంద్ర బలగాలతో కలిసి ఏక కాలంలో శనివారం గుడుంబా స్థావరాలపై విస్తృత స్థాయి దాడులు నిర్వహించారు. వందలాది లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాటుసారా, లిక్కర్ ను స్వాధీన పర్చుకొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డీఎస్పీ ఎన్ తిరుపతి రావు మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కొందరు లాభాపేక్షతో అక్రవ ుపా్యపారాలకు తెరతీస్తున్నారన్నారు గుడుంబా కాసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, నాటు సారా కాసే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. గుడుంబా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 13వ తేదీన పార్లమెంటు ఎన్నికలు ఉన్నాయని, గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం పోలీసులు కర్తవ్యం అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లిక్కర్ అమ్మకాలు, గుడుంబా క్రయవిక్రయాలు తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని హితవు పలికారు.దాడుల్లో పాల్గొన్న సిబ్బందిని, కేంద్ర బలగాలను అభినందించారు.





# వేసవిలో ఆయిల్ పామ్ తోటలను కాపాడు కోవాలి

## ఉద్యాన అధికారి అనిత శ్రీ

మరిపెడ, మే 04,మేజర్ న్యూస్(సూర్య): వేసవిలో ఆయిల్ పామ్ తోటలను కాపాడు కోవాలని డోర్నకల్ డివిజన్ ఉద్యాన అధికారి అనిత శ్రీ అన్నారు.శనివారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయిల్ పామ్ నర్సరీనీ ,పలు ఆయిల్ పామ్ తోటలను డివిజన్ ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి అనిత శ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ వేర్లు భూమికి సమాంతరంగా పెరిగే వేరు వ్యవస్త,వేర్లు రెండు అడుగులు లోతులో మాత్రమే ఉంటుంది కనుక వేసవిలో ఆయిల్ పామ్ తోటలలో భూమిని దున్న వద్దని రైతులకు సూచించారు. పస్తుత వేసవిలో నీరు ను దఫ దఫాలుగా డ్రిప్పర్ల ద్వారా అందించాలన్నారు. మొక్కల చుట్టూ జనుము విత్తుకొని వేడి గాలుల నుండి మొక్కలను కాపాడుకోవాలి జనుము పూత వచ్చిన తరువాత ముక్కలు ముక్కలుగా కోసి మొక్క చెట్టు చుట్టూ వేసుకోవాలి దీని వలన సేంద్రీయ పదార్థం భూమిలో పెంపొందుతుంది.మొక్కల పాదులలో తేమ ఉండే విదంగా చూసుకోవాలన్నారు.మల్చింగ్ వేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ ఉప ఉత్పత్తులైన గెలల పీచు ఖాళీ గెలలు మొదలైన వాటిని ముల్చింగ్ గా వాడాలి దీని వలన సేంద్రీయ పదార్థం భూమిలో పెంపొందుతుందన్నారు. ఆయిల్ పామ్ తోటలలో నీటి కుంటలు మరియు నీరు నిలవ ఉండే నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట మే 4 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కడిదెల పద్మ-కుమారస్వామి దంపతుల కూతురు వర్షిని నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. ఈ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, దండెం రతన్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, సీనియర్ నాయకులు కామగోని సారంగపాణి, సూరయ్య, తప్పెట స్వామి, గోపతి కుమారస్వామి, తలెబోయిన రాజు, నరిగె శ్రీను, చేలగోల రాజు, దూడెలు, రెడ్డబోయిన ఐలయ్య, రాజు, మొగిలి, రాజబోయిన కుమారస్వామి, ఐలయ్య, ఒరంగంటి కమలాకర్, మామిండ్ల రాజు, పసునూటి పర్శరాములు, కడిదెల రాజుకుమార్, మచ్చిక సన్నీ, కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



స్టేషన్ ఘనపూర్, మే 4,మేజర్ న్యూస్ (సూర్య): వికాసత రంగిణి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని బరోడా బ్యాంక్ ఎదురుగా గల శ్రీలక్ష్మి ఆప్టికల్స్ వద్ద శనివారం మజ్జిగ చలివేంద్రం ప్రారం భించారు.ఈ సందర్భంగా వికాస తరంగిణి బాధ్యులు మాట్లాడుతూ ఎండలు మండి పోతున్నాయని బాటసారులు దాహార్తిని తీర్చడానికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. నెల రోజుల పాటు మజ్జిగ పంపిణీ చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో వికాస తరంగిణి అధ్యక్షులు నాగబండీ.వెంకట్రామనర్సయ్య, కార్యదర్శి వి.టి.శ్రీనివాస్, కోశాధికారి యాద. శ్రీనివాస్, కుసుమ. రమేశ్, గౌరిశెట్టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు




స్టేషన్ ఘనపూర్,మే 4,మేజర్ న్యూస్(సూర్య): మాదిగలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్ లోని ఇందిరపార్కులో జరుగుతున్న మాదిగల మహాధర్నాకు స్టే ఘనపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ అలాగే అనుబంధ విభాగాల నాయకులు శనివారం డివిజన్ కేంద్రం నుంచి తరలివెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్ మాదిగ జెండాఊపి చలో హైదరాబాద్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి చాడ ఏలియా మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జేరుపోతుల సుధాకర్ మాదిగలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాలు అదేవిధంగా కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు స్థానమే లేకుండా చేసి మాదిగల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని మండిపడ్డారు. 80 లక్షలకు పైగా జనాభా ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా మాదిగలను జనాభా లెక్కల నుండే తీసేశారని బాధను వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలలో మాదిగల రాజకీయ ప్రాతినిధ్యం క్రమంగా తగ్గుతుంటే కాంగ్రెస్ పార్టీ తమని పూర్తిగా రాజకీయ సమాధి చేసిందని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారమే టికెట్ల కేటాయింపు చేస్తామని, ఇంట్లో ఒకరికి మాత్రమే టికెట్ ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నిబంధన ఏమైందన్నారు.ఇతర కులాలకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి, ఇద్దరికీ టికెట్లు ఇచ్చి మాదిగల్ని విస్మరించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో సామాజిక న్యాయం కొరవడిందని, మాదిగలకు అవకాశం కల్పించకుండా ద్రోహం చేస్తే, జనరల్ స్థానాల్లో బీసీల కేటాయించాల్సిన సీట్లను రెడ్లకు దోచి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ మాదిగలకు చేసిన ద్రోహాన్ని నిరసిస్తూ మాదిగల అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడానికి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి తమపోరాటం ఆగదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల ఉదయ్ కిరణ్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రడపాక ఆదాం, మచ్చ అబ్బయ్య, గాదే శ్రీధర్, దర్శనాల రవి , నర్సింగ రవి, నల్ల ఉపేందర్, గాదపాక మహేందర్, గుర్రం నవీన్, గడ్డం సోమరాజు , రాళ్ళపల్లి ఎల్లయ్య, గంగాధరి రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన పైడాకుల అశోక్, దనసరి సూర్య

మంగపేట, మే 4, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని తిమ్మం పేటలో మండల ఇంఛార్జిలు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, పూజారి సురేందర్ మరియు మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య హాజరై తిమ్మంపేట, బుచ్చంపేట, బాలన్నగూడెం మరియు చెరుపల్లి గ్రామాల నుండి వివిధ పార్టీల నుండి సుమారుగా 200 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, అశోక్ మరియు సూర్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అశోక్ మరియు సూర్య మాట్లాడుతూ నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారందరికీ స్వాగతం తెలుపుతూ, ప్రతి ఒక్కరికీ అండగా సీతక్క ఉంటారని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ మహబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ అని, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. భారతావని సంకెళ్లు తెంచి భరతమాత నుదిట సింధూరం దిద్దిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, అటువంటి కాంగ్రెస్ పార్టీని కొందరు నాయకులు విమర్శించడం సిగ్గు చేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆర్థిక సంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు, ప్రాజెక్టులు, రాజాభరణాల తొలగింపు, బ్యాంకింగ్ వ్యవస్థ, భూ సంస్కరణల చట్టం, పేదలకు భూములకు పంపిణీ, వ్యవసాయాభివృద్ధి, భారీ, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పడం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, లక్ష రూపాయల పంట రుణమాఫీ, ఆహార భద్రత చట్టం, అటవీ హక్కుల చట్టం, ఇందిరా క్రాంతి పథం, డ్వాక్రా రుణాలు, పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎన్నో అత్యుత్తమ పథకాలు రూపొందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు, ఇంధనం ధర పెంచి, జి.ఎస్టీ ద్వారా పేదల నడ్డి విరుస్తూ, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల చేతిలో దేశం యొక్క భవితవ్యాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ భారత దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని గద్దెనెక్కిన బీజేపీ పార్టీ, ప్రధాని అయి పదేండ్లు కావోస్తున్నా నోటిఫికేషన్ ఇవ్వకుండా దేశం యొక్క భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని అన్నారు. తాతల దగ్గరి నుండి ధనిక కుటుంబం అయిన రాహుల్ గాంధీ ప్రజా సేవ కొరకు వారి డబ్బును పెట్టారు తప్ప, ఇప్పటివరకు సొంత ఇల్లు కూడా లేదని తెలిపారు. దేశానికి ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ కావాలంటే ప్రతీ ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి బలరాంనాయక్ ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య, మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జున్ మరియు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, నియోజకవర్గ నాయకులు ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం, జిల్లా హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఐ చైర్మన్ బాండ జగన్మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, యస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాధ మల్లయ్య, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హైదయ్ తుళ్ళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



